# ఎగువ రామాపురం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం

**కాశినాయన మార్చి 15( నవభూమి ) :** జిల్లాలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర నిర్వహణకు జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి నెల మూడో శనివారం కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వము ఆదేశించింది. మండలంలో పలు ప్రభుత్వ కార్యాలల్లో , విద్యా సంస్థలలో , బహిరంగ ప్రదేశాల్లో , కార్యక్రమమును చేపట్టాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అలాగే శనివారం కలస పాడు మండలం ఎగువ రామాపురం , గ్రామంలో సర్పంచ్ , వెంకటయ్య , మాజీ సర్పంచ్ , బాల అంకిరెడ్డి , పంచాయతీ సెక్రటరీ, హరిబాబు , ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ హరిబాబు మాట్లాడుతూ , ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా , ఉంచడమే దేని లక్ష్యం అన్నారు. ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులేదే అది మాత్రం కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రజలు రాకపోకలు , సాగించే ప్రాంతంలో అడ్డంకులు లేకుండా చేయటం వంటివి అందులో నెలలో ఒక అంశాన్ని థిమ్ తీసుకొని కార్యక్రమము నిర్వహించలని ప్రభుత్వము ఆదేశించిందని తెలిపారు .పాఠశాలలు, దుకాణ దారులు , ఇల్లు , దేవాలయాలు , అమలు చేయాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , పాల్గొన్నారు



## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం



**దెందులూరు మార్చి 15 నవభూమి :**ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ లింగంపల్లి మణికంఠ ఆదేశాల మేరకు జిల్లా వైస్ చైర్మన్ తుమ్మూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో వినియోగదారుడి బాధ్యతలు హక్కులు ఉద్దేశించి సుమారుగా 500 మంది విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను ప్రతి ఒక్కరు కలిగి ఉంటారని వాటిని సక్రమంగా సద్విని చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఆర్ సి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, కాసాని రామకృష్ణ, ఉప్పు గంగాధర్, బి తులసి రావు, స్కూల్ కరస్పాండెంట్ జి గిరిధర్ మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలోని పోలీస్ కాలనీ మెయిన్ రోడ్డులో నూతన ఫ్రెండ్స్ కేఫ్ ప్రారంభం





**నెల్లూరు,మార్చి 15, (నవభూమి):** నెల్లూరు నగరంలోని పోలీస్ కాలనీ మెయిన్ రోడ్ లో నూతన ఫ్రెండ్స్ కేఫ్ ప్రారంభానికి ఫ్రెండ్స్ కేఫ్ అధినేత జి కోటరెడ్డి,జనార్ధన్ రెడ్డి,మధు అశోక్ లు పాల్గొని.. బంధుమిత్రులతో కలిసి నూతన ఫ్రెండ్స్ కేఫ్ ని అట్టహసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ కేఫ్ అధినేత జి కోటరెడ్డి మాట్లాడుతూ ఈ ఫ్రెండ్స్ కేఫ్ లో కస్టమర్లు నచ్చే విధంగా టీ,కాఫీ,పలురకాల టీలతోపాటు టిఫిన్ కూడా అందుబాటులో ఉందన్నారు. నగర ప్రజలందరూ ఫ్రెండ్స్ కేఫ్ ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ కేఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిష్టాత్మకంగా చెప్పట్టాలి

### డియంహెచ్ఓ .డా ఈబి దేవి



**అనంతపురం మార్చి 15 నవభూమి :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠామకంగా చేపట్టినస్వర్ణ ఆంధ్ర , స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి తన కార్యాలయం లోని సిబ్బందితో కలిసి కార్యాలయం లోని అన్ని గదులు ఆవరణం ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది , అనంతరం పరిసరాలు పరిశు భ్రతలో భాగస్వాములముఅవుతామనీ కార్యాలయ శుభ్రత మావంతుగా బాధ్యత తీసుకొంటామని ప్రతిజ్ఞ చేయించారు ,అలాగే ఈకారక్రమనికి ముందు కుడేరు , పి కొట్టాలపల్లి, విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ్ఆంధ్ర కార్య క్రమాన్ని అక్కడి సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగింది . డి యం హెచ్ ఓ కార్యాలయం జరిగిన కారక్రమం నందు ఎ ఓ గిరిజ మనోహర్ రావు , మలేరియా అధికారి ఓబులు , ప్రోగ్రాం అధికారి డా రవిశంకర్ , పీఎంఓ నాగన్న ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు జామెంట్రీ బాక్స్లు పంపిణీ చేసిన ఆర్సిఎం చర్చి ఫాదర్ అమ్మన్ రాజా

**దెందులూరు . మార్చి 15 నవభూమి :**సంవత్సరం పాటు కష్టపడి చదివిన విద్యార్థులు అందరూ బాగా పరీక్షలు రాసి విజయం సాధించాలని దెందులూరు ఆర్ సి ఎం చర్చి ఫాదర్ జి అమ్మన్ రాజా అన్నారు. శనివారం దెందులూరు ఆర్ సి ఎం చర్చిలో 25. మంది విద్యార్థులకు ప్యాడ్లు జామెంట్రీ బాక్సులు పెన్నులు అందజేశారు శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్రంలో టెన్త్ పరీక్షలు రాసే అందరి కోసం ఫాదర్ రామన్ రాజా ఫాదర్ కళ్యాణ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు పదవ తరగతి చదివే విద్యార్థులందరికీ ఫాదర్ అమ్మన్ రాజా ప్రత్యేక ప్రార్థనలు చేసి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలి





జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 15 : నవభూమి :**స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,పేర్కొన్నారు. శనివారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నందుకు అభినందిస్తున్నానన్నారు. అన్ని రంగాల్లో ప్లాస్టిక్ వాడుతుంటే పర్యావరణం, పరిశుభ్రత దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరిపై పర్యావరణం శుభ్రంగా చేసుకోవాల్సిన బాధ్యత ఉందని, ఇది చాలా సీరియస్ గా తీసుకోవాల్సిన అంశం అన్నారు. మనమందరం ఇంటి లోపల శుభ్రంగా పెట్టుకుంటామని, కార్యాలయంలో, వారు కూర్చునే సీటు వద్ద శుభ్రంగా ఉందా లేదా చూసుకొని శుభ్రం చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ ని కూడా శుభ్రం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు చిత్తశుద్ధితో అందరూ పరిశుభ్రత పాటించాలని, ఇది ఆరోగ్యానికి చాలా ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు వాడి పారేశాక వర్షం వస్తే అక్కడ నీరు నిలువ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రజలందరి ప్రవర్తనలో మార్పు రావాలని దేశ ప్రధానమంత్రి పిలుపునిచ్చారని, ప్రవర్తనలో స్వచ్ఛత ఉండాలని, స్వచ్ఛభారత్ అనేది ప్రతి పౌరుడు చిత్తశుద్ధితో కృషి చేస్తేనేసాధ్యమవుతుందన్నారు. శానిటేషన్ లో ఏ సమస్యలు ఉన్నా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో శానిటేషన్ కోసం అవసరమైన వర్కర్లను నియమించాలన్నారు. మున్సిపాలిటీకి అదనపు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, గుంతకల్లు ఎమ్మెల్యే తమ్ముడు నారాయణ స్వామి, ఆర్డీఓ శ్రీనివాస్, డీఎల్డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, తహసీల్దార్ రమాదేవి, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, ఆర్పీలు, సిఓలు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో పుట్టపర్తిని అగ్రస్థానంలో నిలుపుదాం

◆ అందరం కలసి కట్టుగా పరిశుభ్ర పుట్టపర్తిగా మారుద్దాం ◆ పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






**అనంతపురం మార్చి 15 నవభూమి :**పుట్టపర్తిని పరిశుభ్ర పుట్టపర్తి పట్టణంగా తీర్చిదిద్దుదామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా శనివారం పుట్టపర్తి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వరకు స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు. ముందుగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరక పట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. పుట్టపర్తి పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించి, స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయ వద్దని ,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రశాంతతకు మారుపేరు ఉన్నారు అలాగే పరిశుభ్రతకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తి పట్టణం లో చెత్తాచెదారం పరిశుభ్రత విషయంలో అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి క్లీన్ పుట్టపర్తి క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గా నిలపాలని కోరారు. ఈ కార్య్రమంలో పుట్టపర్తి పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ,వైద్య ఆరోగ్యశాఖ, పట్టణ ఆరోగ్య శాఖ ,స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

◆ పాముదుర్తిలో రూ.1కోటి 79 లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంతపురం మార్చి 15 నవభూమి :**రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. పాము దుర్తి కి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఉచితంగా ఆయా జబ్బులకు సరిపడే మెడిసిన్ కూడా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందించే వైద్యం కూడా ప్రజలు నోచుకోలేక పోయారని,ఇందుకు కారణం అప్పటి ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడమే అన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పడక వేసిందని ,దీంతో పేద ప్రజలు వైద్య సేవల కోసం ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలైయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్యశాఖ కు పెద్ద పీట వేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారడం ఖాయం అన్నారు. ఈ రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ద్వారా బకాయి పడిన నిధులను మంజూరు చేసిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తోందోని ,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని కోరారు.

# ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు మరువలేనివి

◆ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల

**బాపట్ల – నవభూమి :** పేద ప్రజల సంక్షేమానికి ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు మరువలేనివని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా అన్నారు. బాపట్ల కలెక్టరేట్‌కు మొదటిసారిగా వచ్చిన ఆమె కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్థోటిక్ పరికరాలు పంపిణీ





**అనంతపురం మార్చి 15 నవభూమి :**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నందు డి ఎం హెచ్ ఓ డా. ఈ బి దేవి డా. వేంకటేశ్వర రావు సూపరింటెండెంట్ ఆధ్వర్యం లో డా. జి .నారాయణస్వామి పి ఓ-ఆర్ బి ఎస్ కె ఎన్ సి డి ఎఫ్ డీ పీ జిల్లా లోని దివ్యాంగ పిల్లలకు గల అభివృద్ధిలో జాప్యం,వయసుకు తగ్గట్టుగా అభివృద్ధి చెందక పోవటం,నాడీ సంబంధిత సమస్యలు,వంకర పాదాలు,నడుము భాగం సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం ఇలాంటి సమస్యలు గల 0-18 పిల్లలకు ఒమేగా రిహాబ్ ఫెడరేషన్ , బెంగళూరు వారి సహకారంతో క్యాంప్ నిర్వహించి గత నెలలో 20 మందికి ఉచితంగా దాదాపు 2.10 లక్షల విలువ చేసే ఆర్థోటిక్ పరికరాలు ఇవ్వడం జరిగింది. తదుపరి ఈ రోజు కార్యక్రమం లో మరో 15 మంది దివ్యాంగ పిల్లలకు ఆర్థోటిక్ పరికరాలు ఇవ్వడం జరిగింది . అలాగే వినికిడి లోపం గల 5 మంది పిల్లలకు వినికిడి యంత్రాలు ఇవ్వడం జరిగినది. డిఎంహెచ్వో మాట్లాడుతూ ఈ పరికరాలు అందించిన ఒమేగా రిహాబిలిటేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ మాట్లాడుతూ దివంగ్య పిల్లలను గుర్తించిన వెంటనే వైదులను సంప్రదిస్తే ప్రాథమిక దశలోని చికిత్స ఇవ్వడం సులభ తరం అవుతుందని తెలియజేశారు .అలాగే ఎముకలు , కీళ్ల విభాగం ఆచార్యులు డా .ఆత్మారాం మాట్లాడుతూ పరికరాలు ఎలా వాడాలో తల్లిదండ్రులకు వివరించారు. ఒమేగా రిహాబ్ ఫెడరేషన్ ఫౌండర్ దినేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకి రెగ్యులర్ గా ఈ పరికరాలు వాడాలని అప్పుడే మంచి ఫలితం ఉంటుంది అని చెప్పారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ రజిత,పీడియాట్రిషియన్ డా .శ్రీ విద్య ,ఫిజియోథెరపిస్ట్ దరీశ , డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు .

## మాన్యశ్రీ కాన్సిరాం 91వ జయంతి వేడుకలు

### బహుజన రాజ్యాధికారమే "కాన్షీరాం ఆశయం



**రావులపాలెం మార్చి 15 నవభూమి:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామంలో జమిందార్ కాంప్లెక్స్ మల్లయ్య దొడ్డి బీఎస్పీ పార్టీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య అధ్యక్షతన మాన్యశ్రీ కాన్సిరాం 91వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజవర్గ కన్వీనర్ కాండ్రేగుల గంగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏమైనా యువత అంబేద్కర్ ఆశయాల కోసం, కాన్సిరాం ఆశయాల కోసం పనిచేయాలని అన్నారు. ఎక్కువ శాతం యువత బహుజన సమాజ్ పార్టీలో చేరాలని తెలియజేశారు. బహుజన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యమని తెలియజేశారు. ముందు రోజుల్లో అంబేద్కర్ ఆశయాలు, కాన్సిరాం ఆశయాలు ప్రతి ఇంటింటికి చేరవేస్తామని అన్నారు. బహుజన రాజ్యాధికారమే కాన్సిరాం ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నెల్లి మహేష్, సెక్రటరీ కే సురేష్, ట్రెజరర్ సునీల్, జి అరుణ్ కుమార్, రాజు, రాజేష్ బాలు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బండారు

### ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

**రావులపాలెం, మార్చి 15 నవభూమి:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వ ధ్యేయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు .రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 22 వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా నాడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని అలాగే మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంటోన్ సాధ్యమని అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తామని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పరీక్ష కిట్లు పంపిణీ

**మైలవరం-నవభూమి:**లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్వడం నందు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పూర్వ విద్యార్థుల సహకారంతో పరీక్ష కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్బీఆర్ సీఈ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు కష్టపడి చదువుకొని ఇప్పుడు పరీక్షలు రాయటానికి సిద్ధమవుతున్న విద్యార్థులు అనవసరపు ఒత్తిడికి లోను కాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని చదివి పరీక్షలు రాయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ వంటి చక్కని విద్యాసంస్థలు ఉన్నాయని వాటిలో సీట్ సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ తోటి వారికి సహాయం చేయగల సద్గుణాలను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ పి నాగరాజు, గెట్ నరసింహారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షకు589 హాజరు 28 రూమ్స్ ఏర్పాటు

### విద్యాధికారి కిరణ్ బాబు వెల్లడి





**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం విద్యా సంవత్సరం 2024-25 పదవ తరగతి పరీక్షలు నిర్వహణ సంబంధించి ఉప్పలగుప్తం మండలం పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లపల్లి జిల్లా పరిషత్ సంబంధించి ఏర్పాట్లు చేయడం జరిగినది మండల విద్యాధికారి కే కిరణ్ బాబు తెలియజేశారు ఈ నెల 17వ తేదీ నుండి 31 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 .45 వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయని మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో 288 బాలురు 301 బాలికలు మొత్తం 589 విద్యార్థి ఈ పరీక్షలకు హాజరవుతున్నారని 28 రూమ్స్ కేటాయించడం జరిగిందని తెలియజేశారు ఈ రూమ్స్ లో పరీక్షాలకు హాజరవుతున్న విద్యార్థులకు ఫర్నిచర్ సదుపాయం ఫ్యాన్లు, ట్యూబ్లై, లైట్లు సదుపాయం మరియు మరుగుదొడ్ల సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది పరీక్షకు హాజరై విద్యార్థులకు ఒక గంట ముందు పరిషత్ కేంద్రానికి హాజరుకావాలని ఆయన అన్నారు విద్యార్థులు ఆహార జాగ్రత్తలు పాటిస్తూ భయాన్ని విడి చక్కగా పరీక్ష రాసి అత్యధిక మార్కులు సాధించి ఉప్పలగుప్తం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు పరీక్ష కేంద్రాల్లో వద్ద త్రాగునీరు సదుపాయం కల్పించడం జరిగిందన్నారు విద్యార్థులకు విధమైన ఇబ్బంది కలగకుండా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేశారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి

### ఆత్మకూరులో ర్యాలీ చేపట్టిన అన్ని శాఖల అధికారులు



**ఆత్మకూరు-నవభూమి :**ప్లాస్టిక్ వినియోగం వల్ల మానవాళికి ముప్పు పొంచి ఉన్నదని ఇప్పటికైనా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పలువురు అధికారులు కోరారు. సింగల్ యుజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించేందుకు మునిసిపల్ కార్యలయము నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు ర్యాలి నిర్వహించారు..మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి, ప్లాస్టిక్ వద్దు పేపర్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని చేపట్టారు.. ఈ ర్యాలీలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, టిడిపి రాష్ట్ర నాయకురాలు పులిమి.శైలజ రెడ్డి,పట్టణ టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్,, బ్రేక్ ఇన్స్పెక్టర్ రాములు, అన్ని శాఖల అధికారులు మున్సిపల్ కార్యాలయ సచివాలయ కార్యాలయ సిబ్బంది స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తూ వాటిపై అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు.. పర్యావరణం నష్టం చేకూరుస్తున్న ఈ ప్లాస్టిక్ కవర్లను నిషేధించేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించవలసిందిగా కోరారు..

## ప్రాజెక్టులో అలవి వలలు వాడితే కఠిన చర్యలు

### నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కేసులు తప్పవు

**ఆత్మకూరు-నవభూమి :**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అలవి వలలు ప్రాజెక్టులో వేసి చేపలు పడితే కఠిన చర్యలు తప్పవని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమశిల ప్రాజెక్టు లోపల భాగంలో కొందరు మత్స్యకారులు అలవి వలలు వాడుతూ మత్స్య సంపదను దోచుకుంటున్నారని సోమశిల కు చెందిన మత్స్యకారులు పెంచలయ్య, తదితరులు మత్స్యశాఖ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఆమెరకు జెడి నాగేశ్వరరావు వారి సిబ్బంది, సచివాలయ ఉద్యోగి శనివారం ప్రాజెక్టు వద్దకు వచ్చి పరిశీలించారు. జలాశయం లోపల భాగంలో అలవి వలలు వేసే ప్రాంతాన్ని పరిశీలించారు. అయితే అధికారులు వస్తున్న విషయం తెలుసుకున్న అలవి వలలు వేస్తున్న మత్స్యకారులు అక్కడి నుంచి పలాయనం చిత్తగించారు. ఆ ప్రాంతంలో అలవి వలలు వేస్తున్న వారు లేకపోవడంతో వెను తిరి గారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలంలో అలవి వలలు వాడి మత్స్య సంపదను దోచుకుంటే అలాంటి వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. అలవి వలలు వాడుతున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. ఎంతటి వారైనా వారిని ఉపేక్షించేది లేదన్నారు. . ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, సచివాలయ మత్స్యశాఖ అసిస్టెంట్ స్పందన, మత్స్యకారులు పాల్గొన్నారు.



### ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే

# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం

◆ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ◆ ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు:: కమిషనర్ సూర్యతేజ

◆ నెల్లూరు తడికలబజారులో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన ◆ ప్రజలకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేసిన కలెక్టర్, కమిషనర్




**నెల్లూరు,మార్చి 15, (నవభూమి)** ::ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని తడికల బజార్ సెంటర్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్,మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ పాల్గొన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.ప్రతినెల మూడోశనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈ వారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు.ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు,కవర్లను వాడుతున్నారని,ఇది ఆరోగ్యానికి,పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారుతుందన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సుమారు 10వేల ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయోగత్మకంగా ప్లాస్టిక్ వినియోగించనున్నట్లు చెప్పారు.జిల్లాలోని 25లక్షలమంది ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుందన్నారు.అన్నివార్డుల్లో 50 నుంచి 100 మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.కేవలం ప్రతినెల మూడోశనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ,ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరుశాతం విజయవంతం అవుతుందన్నారు. ఈదిశగా ప్రజలందరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా అత్యంత హానికరమని,ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ అన్నారు.నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ..



ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్కు ప్రత్యామ్నయంగా బయోడిగ్రేడ్ కవర్లు, జూట్బ్యాగులు,క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు.వేడివేడి ద్రవాలను పాలిథిన్ కవర్లలో తీసుకెళ్లడం వలన ప్లాస్టిక్ అణువులు శరీరంలోకి ప్రవేశిస్తాయని, ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్కు కారణంగా కమిషనర్ చెప్పారు.భూమిలో ప్లాస్టిక్ పదార్థాలు కరగకుండా అలాగే వుండి మొక్కలకు కూడా ప్రమాదకరమని,మొక్కల్లో ప్లాస్టిక్ పదార్థాలు కలిసి మనం తినే కూరగాయలు కూడా హానికరంగా మారతాయన్నారు.నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించి ప్లాస్టిక్రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. తొలుత ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై దోర్నాల హరిబాబు, శంకర్ స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా గుండాల తాండా

◆ గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలి ◆ ప్లాస్టిక్ వాడకం తక్కువ చేయాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మార్చి 15 నవభూమి** :జిల్లాలోని అన్ని గ్రామాలకు గుండాల తాండా గ్రామం ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. గుంతకల్లు మండల పరిధిలోని గుండాల తాండా గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా చెత్త నుంచి సంపద తయారు కేంద్రం (ఎస్డబ్ల్యూపిసి షెడ్) వద్ద ఎన్ఏడిఈపి కింద కంపోస్టు పిట్స్ కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. అక్కడే చెట్టు నాటి నీరు పోశారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారురాలు కేసులమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత సోప్ పిట్ ను ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో అంగన్వాడి స్కూల్ వద్ద రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఆ తరువాత కమ్యూనిటీ సోప్ పిట్ కు భూమి పూజ చేశారు. అనంతరం 11 మంది లబ్ధిదారులకు ఏపీఎంఐపీ కింద స్ప్రింక్లర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. తదనంతరం లబ్ధిదారురాలు మంగమ్మ తోటలో కంపోస్టు పిట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గుండాల తాండా గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా గుండాల తాండాను స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలని, ఇక్కడ అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు కన్న విధంగా గ్రామంలో ఆదాయం రెండింతలు, మరింత ఎక్కువ కావాలన్నారు. ఇందుకు అధికారులంతా కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచాలన్నారు. జిల్లాలకు ర్యాంకింగ్ లు ఇస్తున్నారని, పరిశుభ్రతలో జిల్లా రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. ఏ పనిలోనైనా జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబ కార్యక్రమం అనే కార్యక్రమంలో జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద గిరిజనుల గ్రామాలను బాగు చేయాలని ప్రతి జిల్లాకు 3 నుంచి 5 గ్రామాలను ఎంపిక చేసి అన్ని రకాల లాభాలు అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తాండా గ్రామం కూడా ఉందని, ధర్తీ ఆబ అనేది చాలా మంచి కార్యక్రమం అన్నారు. గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు, ఇంటికి, పొలానికి విద్యుత్ కనెక్షన్స్, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయిలు, సోలార్ ప్యానల్స్ ని రూఫ్ టాప్ లో ఏర్పాటు చేసుకోవడం, సంపూర్ణంగా హెల్త్ చెకప్, ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్, హాస్టల్ ఫెసిలిటీ, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం, ఉద్యాన వ్యవసాయం, వాటి కింద కింద డ్రిప్ ఇరిగేషన్ పంపిణీ, గ్రామస్థాయిలో వివిధ శిక్షణ శిబిరాలు, ఇంటింటికి చెత్తను తీసుకెళ్లే కార్యక్రమం చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం గ్రామంలో మొదలైందని, గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్య శిక్షణ కింద 68 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వేసవికాలంలో పనుల నిమిత్తం వలస వెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వం ఉపాధి హామీ కింద పనులను కల్పిస్తోందన్నారు. రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ద్వారా మీరు వాడిన నీళ్లను మళ్లీ మీకు ఉపయోగపడేలా చాలా మంచి కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయన్నారు. వీటితోపాటు రకరకాల కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కడుపులోకి వెళితే ఆరోగ్యం పాడవుతుందని, మీ ఇంట్లో ఎంత ప్లాస్టిక్ వాడుతున్న దానికి బదులుగా బట్టల బ్యాగులను వాడాలని, చీర, పంచెలను బ్యాగులుగా మార్చుకోవాలని, ప్లాస్టిక్ తక్కువగా ఉపయోగించాలని, దానిని అలవాటుగా మార్చుకోవాలన్నారు. గ్రామంలో 1,247 మంది ఉంటే 40 శాతం మాత్రమే చదువుకున్నారని, ప్రతి ఇంట్లో అందరూ చదువుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలన్నారు. ఆరోగ్య సమస్యలకు ఆధునిక వైద్య సలహాలను తీసుకోవాలన్నారు. మహిళలు బాగా చదవాలని, ఆడపిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. గ్రామానికి సంబంధించి తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు..ఈ సందర్భంగా ప్రజలకు బట్టల బ్యాగ్ లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా 9 మంది లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. తదనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి గర్భవతులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే తమ్ముడు నారాయణ స్వామి, ఎంపిపి మాధవి, సర్పంచ్ మోతమ్మ, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డీఎల్డిఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడిఏ ఫిరోజ్ ఖాన్, తహసీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ శ్రీకాంత్ చౌదరి, పంచాయతీ సెక్రెటరీ శివ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## అతివేగం ప్రాణం తీసింది

### ఒక్కరు మృతి. ఐదు గొర్రెలు మృతి చెందినవి

### ఎస్ఐయల్ సంపత్ కుమార్ కేసు నమోదు





**పుల్లలచెరువు-నవభూమి** :పుల్లల చెరువు మండలం లోని. శనివారం రజాముల తాండ గ్రామానికి చెందిన పోపావత్ రాములు నాయక్ తండ్రి భామణ నాయక్, 48 సంవత్సరాలు మరియు ఇంకొక వ్యక్తి వారి యొక్క గొర్రెల మందను తీసుకొని త్రిపురాంతకం వైపు వెళుతుండగా మార్గమధ్యంలో మల్లపాలెం క్రాస్ రోడ్ దగ్గర గల ఆవుల వెంకటరెడ్డి కోళ్ల ఫారం దాటి వెళుతుండగా వారి వెనుక వైపు నుండి ఏపీ 05 యు 92 95 అను నెంబర్ గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వెనుక నుండి రాములు నాయక్ ని మరియు గొర్రెలని ఢీ కొట్టి లారీ తో తొక్కించగా రాములు నాయక్ మరియు ఐదు గొర్రెలు అక్కడికక్కడే తీవ్ర రక్త గాయాలతో చనిపోయినాడు. మృతుని భార్య పోపవత్ సరస్వతి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు .ఎల్.సంపత్ కుమార్, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.


## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఈశ్వరి



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కూనవరం గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పనికి ఆహార పథకం సభ్యులు మరియు అంగన్వాడీ సిబ్బంది డ్వాక్రా యాన్ మేటర్ ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్ని ప్రారంభించిన: ఎంపి బస్తిపాటి నాగరాజు

### గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు





**ఎమ్మిగనూరు, మార్చి 15: నవభూమి)** :పట్టణంలో రివర్స్ కాలనీలో అధునాతనమైన సదుపాయాలతో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు.ప్రత్యేక పూజలు చేసి,ఎంపీ చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం స్కానింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలలోపే అభివృద్ధి లో దూసుకుపోతుందని అన్నారు.ఎమ్మిగనూరులో కరువు,వలసలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా,ఇరిగేషన్ పరంగా అభివృద్ధి చేస్తామన్నారు.పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు కు శంకుస్థాపన చేసి 20 ఏళ్ల కలను సాకారం చేశామన్న ఎం.పి ఓర్వకల్లు లో 14 వేల కోట్లతో సెమి కండక్టర్ ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయని,సెమి కండక్టర్ ఏర్పాటైతే జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు.ఇక ఆర్డీఎస్,గుండ్రేవుల,వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాలో కరువు,వలసలను నివారిస్తామని తెలిపారు.ఈ స్కానింగ్ సెంటర్ లో సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్,డిజిటల్ ఎక్స్రే,2డి ఈ సి హెచ్ ఓ,ఈసీజీ వంటివి ఎమ్మిగనూరులో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించి స్కానింగ్ సెంటర్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెన్నెల,మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పారిశ్రామిక వేత్త భాస్కర్ల చంద్రశేఖర్, ఏఐసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల అల్ఫ్రెడ్ రాజు, ఆపిల్ దయాగ్నోస్టిక్ సెంటర్ కురువ భీరప్ప, బోడబండ కురువ నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు శక్తి

**అనంతపురం-నవభూమి** ఆపద సమయాలలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన శక్తి యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ జగదీష్ పోలీసు అధికారులు, శక్తి టీమ్స్‌ను ఆదేశించారు. ప్రతి మహిళ తమ ఫోనలో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుని, పోలీసుల సాయం పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ యాప్ ద్వారా హింసాత్మక ఘటనల నుంచి మహిళలు రక్షణ పొందవచ్చని అన్నారు. ఏదైనా ప్రమాదం తలెత్తితే యాప్ ఓపెన చేసి ఎస్ఓఎస్ బటనను నొక్కితే.. బాధితులు ఉన్న లోకొషనను పోలీసులు గుర్తించి, తక్షణమే స్పందిస్తారని తెలిపారు.రంగంలోకి ఐదు శక్తి బృందాలు జిల్లాలో మహిళల భద్రత కోసం 5 శక్తి బృందాలను ఈ నెల 8న రంగంలోకి దింపామని ఎస్పీ తెలిపారు. సబ్ డివిజనకు ఒక శక్తి బృందం ఉంటుందని, ఎస్ఐ నేతృత్వంలోని ఒక్కో బృందంలో ఇద్దరు మహిళా సిబ్బంది, నలుగురు కానిస్టేబుళు ఉంటారని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీబస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో మఫ్టీలో నిఘా వేస్తాయని తెలిపారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన శక్తి బృందాలు అనంతపురం అర్బన, అనంతపురం రూరల్, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం సబ్




డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. అదనపు ఎస్పీ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఆపద సమయంలో శక్తి యాప్‌కు వచ్చే ఎస్ఓఎస్, డయల్ 112/100 కాల్స్‌తో సంఘటనా స్థలానికి ఈ టీమ్స్ వెళతాయని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### ఆర్టీసీ డిఎం కరిమున్నిసా



**ఆత్మకూరు-నవభూమి :**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని గుర్తించాలని ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కరీమున్ని సా తెలిపారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా ఆత్మకుర్ ఆర్ టి సి డిపో ఆవరణలో సిబ్బందితో కలిసి చెత్త కాగితాల తొలగింపు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. డిపో ఆవరణలో ఎలాంటి కాగితాలు లేకుండా ఏరి వేసారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో సెంట్రింగ్ కూలికి గాయాలు



**కోసిగి.మార్చి15(నవభూమి):** సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే సెంట్రింగ్ కూలి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై గాయాల పాలైన సంఘటన శనివారంనాడు కోసిగిలో ని 9 వార్డులో చోటు చేసుకునింది.కోసిగి మండలం పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన గోవింద్ అనే వ్యక్తి కోసిగిలోని 9 వార్డులో ఒక కొత్త ఇంటికి సెంట్రింగ్ పనులు చేయడానికి విద్యుత్ వైరు లాగి ఉండగా ప్రమాదవశాత్తు ఆ కరెంట్ వైరుపైనే కాలుపెట్టగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టడంతో అల్లంత దూరంలో ఉన్న గోడకు వెళ్లి కొట్టు కోవడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి.వెంటనే కోసిగి ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి ఆదోని ఆసుపత్రికి తరలించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం


### కోసిగిలో భారీ ర్యాలీ



**కోసిగి.మార్చి15 (నవభూమి):**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ వెంకటేశ్వరులు, డాక్టర్ మౌనిక నాయకులు ముత్తురెడ్డి, మణిక్యరాజు, జ్ఞానేశ్, వక్రాని వెంకటేశులు, తోవి రామకృష్ణ లు పిలుపునిచ్చారు.ప్రభుత్వ పిలుపు మేరకు శనివారంనాడు కోసిగిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి సర్కిల్లో ప్లాస్టిక్ కవర్లను కాల్చి వేసి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం మానివేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వాడకం దైనందిన జీవితంలో ఒక భాగమైందని.ఇది ఇదే విదంగా కొనసాగితే భావితరాల భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారే అవకాశం ఉందన్నారు. .ప్లాస్టిక్ భూతం పై ప్రజల్లో అవగాహన కల్పించి అంచ లంచెలుగా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని వారు తెలిపారు.టీ కొట్టు ల్లోకూడా ప్లాస్టిక్ కవర్లో టీ వేసి ఇస్తున్నారని దీనిద్వారా ప్లాస్టిక్ టిలో మిల్ట్ అయి భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.కనుక ప్లాస్టిక్ వాడడం ప్రతి ఒక్కరు మానుకోవాలన్నారు. అలాగే వ్యక్తి గత మరుగు దొడ్లు కట్టుకున్నవివాడాలని,ఎవరైనా కట్టుకోకుంటే లెట్రిన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన సర్వరోగాలకు మూలమన్నారు.ఇందులో ఆరోగ్య సిబ్బంది ఈ ఓపిఆర్డీ హరుణ్ రసీద్, పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందజేత

### సాయం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ




**కౌతాళం, మార్చి15(నవభూమి):** కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్‌లో జోగి చంద్రమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ మృతురాలి మట్టి ఖర్చుల కోసం రూ.5 వేలను బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రామాంజనేయులు, ఓబులేష్,విజయ్, రాజు,లింగన్న తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇస్తూ, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# భారతీయ జీవన విధానంలో తొలి ఆరాధ్యుడు గీత కులస్తుడు

◆ గీత కులాలకు సముచిత స్థానం కల్పించాలి ◆ బ్యాంకుతో సంబంధం లేకుండా చెక్ రూపంలో సబ్సిడి ఎమౌంట్ ఇవ్వాలి ◆ ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కల్పించాలి

**కొత్తపేట మార్చి15నవభూమి):**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపర్తి సూర్య చంద్రరావు అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం ప్రెసిడెంట్ డి వి వి సత్యనారాయణ,కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ చంద్ర మూర్తి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా అస్తవ్యస్థంగా వున్న రాష్ట్ర గీత కులాలను దృష్టిలో వుంచుకొని అప్పటి వరకు ప్రభుత్వ పరంగా నడిపిన లిక్కర్ పాలసిని ప్రైవేట్ పరంచేసి,మా గీత కులాలకు 10% రిజర్వేషన్ కల్పించినందుకు మీకు ధన్యవాదములు తెలిపారు.వీటిని సొసైటీలకు కేటాయిస్తే మరింత పేదవారికి లబ్ధి చేకూరుతుందనీ మీ బృందం ఆరు రాష్ట్రాలు సందర్శించి వాటిలో ఐ.యం.ఎఫ్.ఎల్. ను, అదేవిధంగా ఎఫ్. ఎల్.ను సముచిత రేట్లకు కేటాయించి నందులకు ధన్యవాదములు తెలిపారు.మీ గత ప్రభుత్వ హాయంలో జి.ఓ. నెం. 560, తేదీ 9-7-1996న ఇచ్చి ప్రతీ మండలంలో గీత కులాల కొరకు ఐదు యకరములు కేటాయించాలని నిర్ణయించి ఇప్పటి వరకు అమలుజరుపులేదాని వాటిని అమలు జరుపాలన్నారు. అదేవిధంగా జి.ఓ. నెం.693, నీరా ప్రాజెక్ట్ను దృష్టిలో వుంచుకొని మా గీత కులాలకు మరింత న్యాయం చేకూర్చవలసినదిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి సుభాష్ లకు వ్రాతపూర్వకంగా మేమడెం అందిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్లో ఉన్న గీత కులాల వారికి 9 వేల కోట్ల రూపాయిలతో కార్పోరేషన్ ఏర్పాటు చేయుట, కార్పోరేషన్ డైరెక్టర్లుగా 5



గురు పురుషులు, 5 గురు స్త్రీలను, బోర్డు మెంబర్లుగా నియమించుటకు చర్యలు తీసుకోవాళ్ళన్నారు.జనాభా ప్రాతిపాధిక రాష్ట్రంలో అత్యధికంగా వున్న గీత కులాలలకు చెందిన శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశయన, యాత కులస్తులకు తూర్పు గోదావరి జిల్లా. పశ్చిమ గోదావరిజిల్లా, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాలో ఇకపై 18 అసెంబ్లీ స్థానాలు, 5 పార్లమెంటు స్థానాలు, 5 ఎమ్.ఎల్.సి. స్థానాలు కేటాయించలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్లో నమోదు అయిన వారందరికి బ్యాంకుతో సంబంధం లేకుండా చెక్ రూపంలో సబ్సిడి ఎమౌంట్ మంజూరు చేయాలని తెలిపారు.గీత కార్మికులకు చెందిన వృత్తిపరమైన మత్తు పానీయాల స్థానే అబ్కారీ వ్యవస్థ వచ్చి ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై వృత్తికోల్పోయినందుకు బ్రాండీ, సారా, కల్లు షాపులలో సగం మా గీత కులస్థులకే ఇవ్వాలన్నారు.జాతీయ రహదారులకు ఇరువైపులా తాడి, కొబ్బరి, ఈత చెట్లు నాటి వాటి సంరక్షణ బాధ్యతను మాకే నిధులు కేటాయించి పచ్చదనానికి తోడ్పడాలి.అలాగే మహిళలకు తాటి, ఈత, కొబ్బరి ఉత్పత్తులు తినుబండారాలను తయారు చేయు పరిశ్రమలను, పీచు పరిశ్రమలను నెలకొల్పుకొనుటకు ప్రభుత్వ పరంగా సబ్సిడీలతో కూడిన ఋణములను పంపిణీ చేయాలన్నారు.గీత కులస్థులు జీవనోపాధి కొరకు ఆంధ్రప్రదేశ్లో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం పరిసర శెట్టిబలిజలకు బి.సి. కులధృవీకరణ పత్రములు ఇచ్చుటలేదు. కావున ఆంధ్రప్రదేశ్ లోని ఏ మారు ప్రాంతాలకు వెళ్ళినా వారికి బి.సి. కులధృవీకరణ పత్రాలను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా అందజేయవలెను. మరియు తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి అక్కడ అన్ని రాష్ట్రములలో ఉన్న శెట్టిబలిజ కులస్థులను బి.సి. కులాస్తులుగా గుర్తించి వారికి కూడా బి.సి.. కులధృవీకరణ పత్రములను అందజేయుటకు మీ సహకారం అందించవలసినదిగా కోరారు.విదేశీ విద్యకు సబ్సిడితో కూడిన ఆర్థిక సహాయం బ్యాంకు ద్వారా అందజేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మా గీత కులస్తులకు అందేటట్లు చర్యలు తీసుకొనుట.గీతకులస్థులు ఎవరైనా ప్రమాదంలో మరణించిన 20 లక్షలు ఎక్స్ గ్రేషియా తక్షణం చెల్లించుట, అంగవైకల్యాన్ని బట్టి 2 నుండి 5 లక్షలు మంజూరు చేయుట,కల్లు, నీరా మత్తు పానీయాలు కావని అవి ఆరోగ్య పానీయాలు అని, సైన్స్ పరంగా నిరూపించినప్పటికీ ప్రభుత్వ పరంగా ప్రకటన చేసి వాటిని మా గీతకులస్తులతో వ్యాపారం చేసుకొనుటకు తగిన విధంగా సహకరించుట మరియు ప్రతీ జిల్లాలోని ప్రధాన కేంద్రాలలో గీత కులస్తులకు వివాహాది శుభకార్యాలకు సామాజిక వర్గ కార్యక్రమములకు 5 కోట్లతో "గీతభవన్" ప్రభుత్వ పరంగా నిర్దేశించాలి. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2 కోట్ల రూపాయిలతో వివిధ సామాజిక కార్యక్రమాలకు "గీత భవన్" లను నిర్మించాలనీ తెలిపారు.

# ఘనంగా మాన్యశ్రీ కాన్సిరాం జయంతి





**అమలాపురం రూరల్ (నవభూమి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ బఎస్పీ. వ్యవస్థాపకులు మాన్యశ్రీకాన్సీరామ్ 91 జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఘనంగా నిర్వహించారు, స్థానిక ఎర్ర వంతెన వద్ద గల బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం వద్ద కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు.మాన్యశ్రీ కాన్షిరామ్ జయంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసి 200మందికి మజ్జిగ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పార్టీని స్థాపించి బహుజన రాజ్యాధికారం కోసం ఎంతో కృషిచేసి ఉత్తరప్రదేశ్లో బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి బహుజనులకు రాజ్యాధికారం ఏమిటో చూపించిన మహానీయుడు కాన్సిరాం గారిని ఆయన సేవలు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు ఎప్పుడు గుర్తుంచుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి సీనియర్ నాయకులు జుత్తుక సత్యనారాయణ జిల్లా ఇంచార్జ్ కాశి భవాని, నియోజకవర్గ అధ్యక్షులు పిండెం శ్రీనివాస్, కార్యదర్శి జేడిఎస్ రాజు, బుడితి దయా మహేష్, వాకపల్లి హరీష్ పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిలోకెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు శెట్టి బత్తుల తులసీరావ్, ప్రముఖ దళిత నాయకుడు ముత్తాబత్తుల శ్రీనివాసరావు సాపే రమేష్, బి.ఎస్.ఐనాయకులు, ఎస్ ఎస్ ఆర్ భూపతి, మట్ట వెంకట్రావు, పెనుమాల చిట్టిబాబు, ఆర్టీసీ యూనియన్ నాయకులు ఆర్ నారాయణరావు, బిసి నాయకుడు కండిపోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చరిత్రలో సీఎం అరుదైన రికార్డు

◆ చంద్రన్న రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం ◆ నిరంతర కృషివలుడు చంద్రబాబు


◆ కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష ◆ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు, మార్చి 15 (నవభూమి):** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆశీస్సులతో అరుదైన గౌరవం దక్కించుకున్నారని ఆయన రాజకీయ ప్రయాణం...అందరికీ ఆదర్శనీయమని,అభివృద్ధి.. సంక్షేమం.. కటోర శ్రమ, సామాజిక న్యాయానికి చంద్రబాబు ప్రతీకని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సీఎం చంద్రబాబుకు కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష అన్నారు.సీఎం చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణస్వీకారానికి నేటితో 47 ఏళ్లు పూర్తి చేసుకున్నారని ఆయన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమన్నారు.శాసనసభ్యునిగా 15 మార్చి 1978న మొదటిసారిగా ఎమ్మెల్యేగా చంద్రబాబు శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారన్నారు. నేటితో 47 ఏళ్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యేగా 41 ఏళ్లు, సీయంగా 15 ఏళ్లు పూర్తిచేసుకుని ఏపీ చరిత్రలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్న ప్రథమస్థానంలో చంద్రబాబు ఉన్నారన్నారు. అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడంలో బహుముఖ ప్రజ్ఞ చూపడం వల్లనే ఇంత సుదీర్ఘకాలం చంద్రబాబును ప్రజలు ఆదరించారని పేర్కొన్నారు. విజన్ 2020 నిజమై లక్షలాది ఉద్యోగాలు కల్పించిందని, సంపద సృష్టించిందని. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047తో పౌరుల తలసరి ఆదాయం 35 లక్షలకు పెంచేందుకు అహరహం కృషి జరుగుతున్నదన్నారు.చారిత్రక విజయాలు... చంద్రబాబు సొంతం సైబరాబాద్, ప్రజా రాజధాని అమరావతి, పోలవరం సృష్టికర్త.. అభివృద్ధి ప్రధాతః ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల యువత 30 లక్షల మందికి సైబరాబాద్ ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. ఐటీ విప్లవం తెచ్చి తెలుగుబిడ్డల్ని 100కు పైగా దేశాలలో పెద్ద ఉద్యోగస్తుల్ని చేశారు.విద్యుత్ వెలుగులు నింపిన నేత రాష్ట్రంలో 18 మంది సీయంలు స్థాపించిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం సుమారు 5 వేల మెగావాట్లు - చంద్రన్న ఒక్కరే 15 వేల మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు స్థాపించారు. ఇవే లేకపోతే కరెంటు కోతలు వుండేవి. పారిశ్రామిక ప్రగతి వుండేది కాదు. వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. బీసీ వృత్తులు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ ఉండేది కాదు.రహదారుల నిర్మాణం: సమైక్య రాష్ట్రంలో 51 వేల కి.మీ., నవ్యాంధ్రలో ఇప్పటికి 35 వేల కి.మీ. రోడ్లు నిర్మించారు. నెల్లూరు- చెన్నై జాతీయ రహదారి నిర్మాణానికి బీజం వేసి నేటి జాతీయ రహదారుల నిర్మాణాలకు ప్రేరణ ఇచ్చారు.సంక్షేమ సారధి చంద్రన్న ,జగన్, ఆయన తండ్రి కలిపి పించన్లకు ఇచ్చింది రూ.1,125 కాగా, చంద్రబాబు ఒక్కరే రూ.2,775 పెంచి ఇచ్చారు. ఐదేళ్లలో రూ.1.60 లక్షల కోట్లు పించన్లు ద్వారా ఇస్తున్న పేదల పెన్నిధి చంద్రన్న.జగన్ పదిచ్చి వంద కొట్టేసే మోసకారి సంక్షేమ పథకాలు పెట్టారు. పేదలు సొంత కాళ్ళపై నిలబెట్టే విదేశీ విద్య, ఇన్నోవా కార్లు, ఆదరణ పథకాలు రద్దు చేశారు.సబ్ నిధులు దారిమళ్లించారు.సామాజిక న్యాయానికి మారు పేరు చంద్రన్న,మహిళా సాధికారత : విద్య, ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 33% రిజర్వేషన్ కల్పన.ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు19 లక్షల మందికి ఉచిత వైద్యం అందించారు.83 వేల యూనిట్ల రక్తాన్ని అందించారు.విపత్తుల్లో 20 లక్షల మందికి సాయం చేశారు.వేలాది మందికి విద్యాదానం చేశారు.చట్టబద్ధ పాలన చేస్తూ ల్యాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజా, డ్రగ్స్, రేషన్ బియ్యం మాఫియాలపై చర్యలు తీసుకుంటూ చంద్రబాబుగారు ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నారు.

# బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు డెంటల్ హెల్త్ చెకప్

**బాపట్ల - నవభమి :** బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం డెంటల్ హెల్త్ చెకప్ అవగాహన సదస్సు నిర్వహించామని బాపట్ల ఎడ్యుకేషన్స్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ తాళ్లూరి దేవకి,డాక్టర్ పొట్లూరి రాజశేఖర్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దంతాల సంరక్షణ,దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.తరచూ దంతాలు గార పట్టడం,చిగురు సమస్య,పళ్ళ వరుస,పుచ్చు పళ్ళు వంటి సమస్యలతో ఎందరో బాధపడుతున్నారని కానీ వారు సరైన వైద్యం చేయించుకోవడం లేదని,ఇలానే వదిలేస్తే సమస్యలు మరింత పెరుగుతాయన్నారు.ఆరోగ్యానికి సంబంధించి అవగాహన ఎంతో అవసరమని వివరించారు విద్యార్థిని,విద్యార్థులకు,అధ్యాపక బృందం డెంటల్ హెల్త్ చెకప్ చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ



మానం నాగేశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు,సిబార్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమం

### కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

### ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి- టీడీపీ ఇన్ చార్జ్






**పెద్దకడబూరు మార్చి 15 (నవభూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలో నూ అలాగే ఆయా గ్రామాల్లో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారని తెలిపారు.ఇటీవల సీఎం సహాయ నిధి కింద నియోజకవర్గంలో నిరుపేదలకు వైద్య సేవల నిమిత్తం రూ.17 లక్షల పైచిలుకు నిధులు పంపిణీ చేశామన్నారు.రోడ్లకు త్వరలో మరమ్మతులు చేపడతామన్నారు.స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే ఈఓఆర్డీ జయరాముడు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్-స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రామ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలోని చెత్తాచెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దని హితవు పలికారు.ఇళ్లలోని పొడి చెత్త,తడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మండలం నాయకులు రమాకాంత్ రెడ్డి,బసలదొడ్డి ఈరన్న,కురువ మల్లికార్జున ,నల్లమల విజయ్,కోడిగుడ్ల యేసేబు,మీసేవ ఆంజనయ్య, రామాంజులు,వెంకటేష్,ఆంజనేయ్య గణేష్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పరపాలెం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

**బాపట్ల - నవభూమి :** ఉప్పరపాలెం రోడ్‌లోని రైల్వే గేటు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని పౌర సమాఖ్య సభ్యులు శనివారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్‌కు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు విజ్ఞప్తి చేశారు.ఎక్కువ ఎత్తులో ఆర్‌యుబి నిర్మించకపోయినా ద్విచక్ర వాహనదారులకు,కార్లు,ఆటోలకు అనువుగా ఉండే విధంగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గేటు వేస్తే,ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుందని తెలిపారు.అలాగే నాలుగో నెంబర్,ఐదో నెంబర్ ప్లాట్ ఫామ్‌లకు లిఫ్ట్ సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు.రైలుపేటవాసులకు ఉపయోగపడే విధంగా ఫుట్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్లాట్ ఫామ్‌లపై చెప్పులు జారిపోయే విధంగా ఉండే టైల్స్ కాకుండా,రఫ్ టైల్స్‌ను వాడాలని డిఆర్ఎం దృష్టికి తెచ్చారు.వందే భారత్,జిటి ఎక్స్ప్రెస్ వంటి పలు రైళ్లు బాపట్ల స్టేషన్లో ఆపించాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందించిన వారిలో పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కె.విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు జమ్రుద్ భాషా,సమాఖ్య సభ్యులు తోట రామాంజనేయులు,కరణం రవీంద్ర,మానం అప్పారావు ఉన్నారు.



# పక్కాగా భూముల రీసర్వే



**విశాఖపట్నం-నవభూమి:** భూముల రీసర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని ప్రభుత్వం గట్టిగా ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని మూడు గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులు చివరి దశకు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాలుగు గ్రామీణ మండలాల్లోని మరో ఎనిమిది గ్రామాల్లో రీసర్వేకు తాజాగా నిర్ణయించారు. ఈనెల 20వ తేదీ నుంచి ఎనిమిది గ్రామాల్లో రీసర్వే పనులు ప్రారంభించనున్నారు. పెందుర్తి మండలం పెదగాడి, పినగాడి, ఆనందపురం మండలం గిడిజాల, కుశలవాడ, భీమిలి మండలం తాటితూరు, తాళ్లవలస, పద్మనాభం మండలంలో పాండ్రంకితోపాటు మరో గ్రామాన్ని ఎంపిక చేశారు. ప్రతి గ్రామంలో భూముల రీసర్వేకు ఐదు బృందాలను, రైతులకు సమాచారం ఇవ్వడం, గ్రామ సభల నిర్వహణ, రైతులు, అధికారుల మధ్య సమన్వయం కోసం మరో బృందాన్ని నియమించారు. ప్రతి బృందంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, ఇతర సిబ్బంది ఉంటారు. ప్రతి గ్రామంలో 250 ఎకరాలను ఒక బ్లాక్‌గా గుర్తిస్తారు. ఆ 250 ఎకరాలకు సంబంధించిన రైతులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేస్తారు. బ్లాక్ పరిధిలో ఏ సర్వే నంబర్‌లోని భూములు ఏ రోజు రీసర్వే చేస్తారనే వివరాలను గ్రూపులో పోస్టు చేస్తారు. ఇప్పటికే సర్వేయర్లు ప్రతి బ్లాకులో రైతుల వివరాలు, ఫోన్ నంబర్లు సేకరించే పనిలో ఉన్నారు. ఈ ఎనిమిది గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్ సర్వే పూర్తిచేసిన సర్వే శాఖ రీసర్వేకు అంతా సిద్ధం చేసింది.

# సీఎం చంద్రబాబు రికార్డులకే బాప్

◆ ఆంధ్రప్రదేశ్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కు ఎప్పటికీ ఉంటుంది ◆ రాజకీయాల్లో ఆయనకు ఎవరు సరిలేరు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రాష్ట్రానికి ఎంతో చేశారు ◆ అభివృద్ధిలో ఆయనకున్న ముందుచూపు దేశంలో ఎవరికీ లేదు



**అనంతపురం మార్చి 15 నవభూమి ::** భారతదేశ చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న రికార్డ్.. మరెవరికి లేదని, ఉండబోదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణస్వీకారానికి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిప్రాయాల్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలో 41 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడు మరెవరూ లేరన్నారు. భవిష్యత్తులో కూడా ఎవరు ఉండరున్నారు. ఎక్కడో ఒక మారుమూల ఉన్న నారావారిపల్లె నుంచి వచ్చి ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దిక్సూచిగా మారారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసింది ఒక ఎత్తైతే...రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి ఆయన అందించిన సేవలు అనిర్వచనీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ఆయన ఆయుధాలుగా మలుచుకుని ముందుకు సాగారన్నారు. ఒకప్పుడు విజన్ 2020 అంటే కొందరు ఎగతాళి చేశారని.. కానీ అది సక్సెస్ అయ్యి లక్షలాది ఉద్యోగాల్ని తెచ్చిపెట్టిందన్నారు. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047తో పౌరుల తలసరి ఆదాయం35 లక్షలకు పెంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్ గా మారిపోయిందన్నారు. దేశంలో ప్రధాన మంత్రుల కంటే ఎక్కువ ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు ఆయన బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారన్నారు. ఎన్నోసార్లు దేశంలోని పలు రాష్ట్రాలు చంద్రబాబుని అనుసరిస్తూ పాలన సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. ఓవైపు టెక్నాలజీ.. మరోవైపు వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తూ నదులు సంధానం చేస్తూ ఆయన పాలనలో తనకి ఎవరూ సాటిలేరని నిరూపించుకున్నారన్నారు. వైయస్ జగన్ రెడ్డి లాంటి దుష్టశక్తులు ఆయన్ని దెబ్బతీయాలని చూసినా...చివరకు జైలు పాలు చేసిన ఆయనకు వెనక్కు తగ్గలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టమని, ఎప్పటికీ ఆయన మాకు స్ఫూర్తిగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..


# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

◆ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ◆ ఆటో కార్మికులందరికీ బిజేఎంఎంకి మంచి పేరు తీసుకొనిరావాలి

◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ బోర్డ్ డైరెక్టర్, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి

◆ బిజేఎంఎం కెవిఆర్ పెట్రోల్ పంప్ సెంటర్ ఆటో స్టాండ్ ప్రారంభ






**నెల్లూరు,మార్చి15,(నవభూమి):** ఆటో కార్మికులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని.. ఆటో కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే.. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్ దగ్గర బిజెఎంఎం ఆటో స్టాండ్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ బోర్డు డైరెక్టర్,నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డిలు పాల్గొని... భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి.. కెవిఆర్ పెట్రోల్ పంప్ సెంటర్ దగ్గర బిజెఎంఎం ఆటో స్టాండ్ ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ బోర్డు డైరెక్టర్, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులందరూ ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ.. భారతీయ జనతా మజ్దూర్ మోర్చాకి మంచి పేరు తీసుకొనిరావాలని ఆటో కార్మికులకు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మజ్దూర్ మోర్చా గౌరవాధ్యక్షులు బందారి సురేష్ నాయుడు,ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షులు గంగాధర్,ఆటో స్టాండ్ అధ్యక్షులు టి కుమార్, కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్ ఆటో స్టాండ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన

◆ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలి





**బాపట్ల - నవభూమి :** ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు. బాపట్ల సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇందుకోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు,గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త,పొడి చెత్త,ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త,ప్రమాదకర చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. చెత్త సేకరించే సమయంలోనే వేర్వేరుగా చేసి తిరిగి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 17 లక్షల మంది ప్రజలు ఉన్నారని,వీరి కొరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. శనివారం సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు భాగస్వాములయ్యారన్నారు. -ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో సింగపూర్,లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు,అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య,జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జెన్నెమ్మ,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు


**రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల**





**బాపట్ల-నవభూమి :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల తీరు,పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. వారి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,కళాశాల ప్రధానాచార్యులు జి.కోటేశ్వరరావు,పరీక్షా కేంద్రం సిఎస్ టి.భవాని తదితరులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్



**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొని శనివారం పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు,స్టేషన్‌లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారది,ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారం,కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**బాపట్ల -నవ భూమి :** గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసినప్పుడే స్వర్ణాంధ్ర కల సాకారం అవుతుందని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలోని వీధులను శుభ్రపచుకోవటంతో పాటు ముఖ్యంగా విద్యార్దులు ఆడుకునే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. సచివాలయం సిబ్బందితో పాటు ప్రజల చేత స్వచ్ఛత దివస్ ప్రతిజ్ఞ చేసి,గ్రామంలో స్వచ్ఛత దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి.వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న,జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి కుటుంబంలో ఒక మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలి




**బాపట్ల - నవభూమి :** ప్రతి కుటుంబంలో ఒకరు మహిళా పారిశ్రామిక వేత్తగా తయారుచేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ వి.కోటిరెడ్డి పేర్కొన్నారు. బాపట్ల స్థానిక స్త్రీశక్తి మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఖాదీ గ్రామీణ పరిశ్రమ సంస్థ వారి సౌజన్యంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో కెవిఐసి డైరెక్టర్ ఎస్.గ్రీప్ పాల్గొని మాట్లాడుతూ ఇది గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు భారత ప్రభుత్వం ప్రారంభించిన క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ పథకం అన్నారు. చిన్న వ్యాపారం నుంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక రకమైన ఏర్పాట్లు చేసిందని అవసరమైన శిక్షణ ఇవ్వటం మౌలిక వసతులు మార్కెటింగ్ వసతులు సాంకేతిక నైపుణ్యాలను కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నూతనంగా ప్రారంభించే వారికి రాయితీలు కూడా అందిస్తుందని వివరించారు. మహిళల ద్వారా జరిగే ఈ కుటీర ఉత్పత్తులను పరిమితం కాకుండా అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసే విధంగా ఓఎన్డిసి యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేసుకునే అవకాశాన్ని కలిగి ఉంటారని అంతేకాకుండా ఆహార ఉత్పత్తుల యూనిట్లు పెట్టే అవుత్సాహిక పారిశ్రామికతలకు అనుమతులు ఆన్లైన్లోనే పొందే విధంగా డిజిటల్ అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ ఉత్పత్తుల మీద దానికి ఐటిసి రిలయన్స్ హిందుస్థాన్ ఎల్ అండ్ టి లాంటి మల్టీ నేషనల్ సంస్థల ద్వారా మార్కెటింగ్ చేయటానికి ప్రభుత్వం ఒప్పందాలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపియంలు ఎన్.శ్రీనివాసరెడ్డి,డి.సురేష్, సిసిలు వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించండి..పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించండి...



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. ఇప్పటికే తమ సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు,నీటి కుళాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని తెలిపారు. ఇంటి పన్ను వసూలు,నీటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన బాపట్ల అభివృద్ధిని బాపట్ల ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి రాష్ట్రస్థాయిలో బాపట్ల పురపాలక సంఘాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు,ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటి పన్ను వసూళ్లతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను బాపట్ల తెచ్చుకునే విధంగా బాపట్ల ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్థిక వంతులు, విద్యావంతులు,వివిధ రకాలుగా ఉన్న పారిశ్రామిక వ్యక్తులు,వ్యాపారస్తులు,ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి బాపట్ల అభివృద్ధికి దోహదపడాలని కమిషనర్ కోరారు. పట్టణ అభివృద్ధి ప్రజలపైనే ఆధారపడి ఉందని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆదేశాలతో జ్యోతి క్షేత్రములో కూల్చివేత భవనాల పునర్నిర్మాణ పనులు వేగవంతం

**మండల టిడిపి నాయకులు ( హెూండా) బసిరెడ్డి , రవీంద్ర రెడ్డి పర్యవేక్షణలో పనులు వేగవంతం**

**కాశినాయన మార్చి 15 (నవభూమి ) :** శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన భవనాలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు (హెూండా ) బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా (హెూండా ) బసిరెడ్డి , రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు కూల్చి వేసిన భవనాల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి స్పందించడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కాశిరెడ్డి నాయన భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. జ్యోతి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అతి త్వరలో కూల్చివేసిన భవనాలను పూర్తి చేసి పున ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఉప్పులూరు మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి , స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

